హైదరాబాద్
20-9-2023
సంపుటి:08
సంచిక: 359
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor: G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు.. అక్టోబరు 6న షెడ్యూల్?

డిసెంబరు తొలివారంలో పోలింగ్
వచ్చే నెల 3 నుంచి ఈసీ బృందం పర్యటన
వీరి నివేదిక ఆధారంగా ఈసీఐ నిర్ణయం
ఓటర్ల జాబితాపై అభ్యంతరాల ప్రక్రియ పూర్తి
అక్టోబరు 4న తుది జాబితా విడుదల



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు అక్టోబరు 6న షెడ్యూల్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు విడివిడిగా జరుగుతాయని ఇప్పటికే స్పష్టమైంది. దాంతో.. ప్రస్తుత శాసనసభ గడువు ముగిసేలోపే ఎన్నికల ప్రక్రియ పూర్తవ్వాలి. అంటే.. 2018లో.. డిసెంబరు 7న ఎన్నికలు

మిగతా 2లో

## ఏపీ విభజన సరిగా జరగలేదు

తెలంగాణ ఏర్పాటులో నెత్తురు చిందింది
ఇరు రాష్ట్రాల ప్రజలూ సంబరాలు చేసుకోలేదు
వాజ్‌పేయూ హయాంలో 3 రాష్ట్రాలు చక్కగా ఏర్పడ్డాయి
పాత పార్లమెంటులో మోదీ
తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించడమే: రాహుల్

## హీరో నవదీప్ ఇంట్లో నార్కోటిక్ బ్యూరో సోదాలు



## ఆర్టీసీ ఉద్యోగుల విలీనం గెజిట్ విడుదల

ఈ నెల 15 నుంచి వారు ప్రభుత్వ ఉద్యోగులే
యథాతథంగా సర్వీస్ రూల్స్ అమలు
విలీనానికి ఏపీ విధానమే ప్రాతిపదిక
వేతనాలు, సీనియారిటీ ఆధారంగా కేడర్!
ఈ ప్రక్రియ పూర్తికి మరో నెల రోజులు!

హైదరాబాద్: టీఎసఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ సర్కారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 15 నుంచి ఆర్టీసీలో ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారినట్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆర్టీసీలో అమలులో ఉన్న నియమ

మిగతా 2లో



## కెనడాతో ముదురుతున్న వివాదం!

### దౌత్యాధికారుల పరస్పర బహిష్కరణ

ట్రూడో వ్యాఖ్యలతో మొదలైన గొడవ
సిక్కు ఉగ్రవాది హర్దీప్‌సింగ్ హత్యను భారత్‌తో ముడిపెట్టి వ్యాఖ్యలు
తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ
భారత వ్యతిరేక కార్యకలాపాలకు చోటు ఇవ్వవద్దని హితవు
భారత్-కెనడా వాణిజ్య, విద్యా సంబంధాలపై వివాదం ప్రభావం?

మిగతా 2లో

## ఇంటింటికీ అభయ హస్తం

గ్యారెంటీ కార్డుల పంపిణీ షురూ
వినాయక చవితి రోజు
ప్రారంభించిన జాతీయ నేతలు
గ్రామీణ ప్రాంతాల్లో అనూహ్యంగా
ఉందంటున్న కాంగ్రెస్ నేతలు
ఇక బీఆర్ఎస్ కకావికలం: రేవంత్



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రతి ఇంటికీ చేరుకునే కార్యక్రమం ప్రారంభమైంది. సీడబ్ల్యూసీ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆ పార్టీ జాతీయ నేతలు సోమవారం 'ఇంటింటికీ అభయ హస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని అత్యధిక జనాభాని ఆకర్షించే ఆరు హామీలను విజయభేరి సభలో సోనియా ప్రకటించిన సంగతి తెలిసిందే. అభయ హస్తం పేరుతో ఆ ఆరు గ్యారెంటీలను కార్డుపై సవివరంగా ముద్రించిన టీపీసీసీ.. వాటిని ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని

మిగతా 2లో


# నారీశక్తికి వందనం



## లోక్‌సభలో మహిళా బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం

దేశంలో మహిళల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, వారి ఆకాంక్షను నెరవేరుస్తూ, లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీశక్తి వందన్ అధినియమ్'బిల్లును కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో రెండో రోజు, పార్లమెంట్ నూతన భవనంలో ఉభయసభలు కొలువుదీరిన తొలిరోజు మంగళవారం కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మహిళా రిజర్వేషన్లకు సంబంధించి 'రాజ్యాంగ(128వ సవరణ) బిల్లు-2023'ను దిగువ సభలో ప్రవేశపెట్టారు.

- అతివల దశాబ్దాల నిరీక్షణకు తెర
- పార్లమెంట్ నూతన భవనంలో ఉభయ సభలు
- కొలువుదీరిన తొలిరోజే మోదీ సర్కార్ కీలక నిర్ణయం
- బిల్లుపై నేడు దిగువ సభలో కీలక చర్చ
- గురువారం రాజ్యసభ ముందుకు..
- బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లాంఛనమే
- 2027 తర్వాతే రిజర్వేషన్లు అమలు!
- రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు కోటా
- ఓబీసీ మహిళలకు ప్రత్యేకంగా రిజర్వ్‌డ్ సీట్లు లేనట్లే



న్యూఢిల్లీ: దేశంలో మహిళల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, వారి ఆకాంక్షను నెరవేరుస్తూ, లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీశక్తి వందన్ అధినియమ్'బిల్లును కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో రెండో రోజు, పార్లమెంట్ నూతన భవనంలో ఉభయసభలు కొలువుదీరిన తొలిరోజు మంగళవారం కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ మహిళా రిజర్వేషన్లకు సంబంధించి 'రాజ్యాంగ(128వ సవరణ) బిల్లు-2023'ను దిగువ సభలో ప్రవేశపెట్టారు.ముందు రోజే.. అంటే సోమవారం ప్రధాని మో

మిగతా 2లో

జరిగిన కేబినెట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమోదముద్ర వేశారు. బిల్లుపై బుధవారం లోక్‌సభలో కీలక చర్చ జరుగనుంది. గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్

## నీటి బొట్టు.. విలువ తెలుసు

నంద్యాల జిల్లా డోన్‌లో జరిగిన సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం
వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యం
డోన్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్
రాయలసీమ బిడ్డగా కన్నీటి కష్టాలు తీర్చేందుకే హెచ్ఎన్ఎస్ఎస్ పంప్‌హౌస్
రూ.253 కోట్లతో లక్కసాగరం వద్ద నాలుగేళ్లలోనే సాకారం.. కరువుకు శాశ్వత విముక్తి
కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 77 చెరువులకు సాగునీరు..
10 వేలకు పైగా ఎకరాలు సస్యశ్యామలం
పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 80 వేల క్యూసెక్కులకు పెంచేలా అడుగులు
800 అడుగుల్లోనే శ్రీశైలం నీళ్లు తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్
వెలిగొండ మొదటి టన్నెల్ ఇప్పటికే పూర్తి.. రెండో టన్నెల్ అక్టోబర్‌లో జాతికి అంకితం



కర్నూలు: వినాయక చవితి సందర్భంగా కర్నూలు, నంద్యాల జిల్లాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విలువైన వరాలను అందించారు. 2 జిల్లాల్లో 77 చెరువులకు హంద్రీ%--%నీవా నీటితోపాటు తాగునీటిని కూడా అందించే ప్రాజెక్టును సీఎం మంగళవారం ప్రారంభించారు. పత్తి కొండ నియోజకవర్గం లక్కసాగరం సమీపంలోని ఆలంకొండ పంప్‌హౌస్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించి నీటిని విడుదల చేశారు. అక్కడ పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం డోన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు.

### పక్కనే శ్రీశైలం ఉన్నా..

ఇది నీటి విలువ తెలిసిన మనందరి ప్రభుత్వం. రాయలసీమ నీటి కష్టాలు తెలిసిన మీ బిడ్డగా శాశ్వత మార్పులు

మిగతా 2లో

# నీటి బొట్టు.. విలువ తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చేందుకు నాలుగేళ్లుగా అడుగులు వేస్తున్నాం. అందులో భాగంగానే కర్నూలు, నంద్యాల జిల్లాలకు మంచి జరిగే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. హంద్రీ%--%నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి మెట్ట ప్రాంతాలకు తాగు, సాగు నీటిని అందించేందుకు లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి 77 చెరువులను నింపుతు న్నాం. రోజుకు 160 క్యూసెక్కుల చొప్పున 90 రోజు ల్లో 1.24 టీఎంసీల హంద్రీ%--%నీవా జలాలతో చెరు వులను నింపుతాం.ఆశ్చర్యమేంటంటే పక్కనే శ్రీ శైలం ఉన్నా మెట్ట ప్రాంతాలైన పత్తికొండ, డోన్‌కు సాగునీరు అందని దుస్థితి నెలకొంది. డోన్ చరిత్రలో ఇప్పటివరకూ ఒక్క ఎకరాకు కూడా నికరజలాలు లేని పరిస్థితి. ఇంత దారుణ పరిస్థితులున్నా గతంలో ఎవరూ పట్టించుకున్న పరిస్థితులు లేవు. 2019 ఎన్ని కలకు కేవలం 4-5 నెలల ముందు చంద్రబాబు ఒక జీవో ఇచ్చి టెంకాయ కొట్టారు. కనీసం పైపులు వేసేందుకు భూసేకరణ కూడా జరగలేదు. హడా వుడిగా టెంకాయలు కొట్టేందుకు మాత్రం 8 ఎకరా లు కొనుగోలు చేశారు. అలాంటి దారుణమైన మోసాలకు పాల్పడ్డారు. చంద్రబాబు మాదిరిగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హడావుడిగా పనులు చేపట్టే ప్రభుత్వం మాది కాదు. మనందరి ప్రభుత్వం ఏర్పాటయ్యాక నీటి విలువ తెలిసిన రాయలసీమ బిడ్డగా రూ.253 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. నాలుగేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశాం. ఈ ప్రాంతంలో 8 మండలాలు కరువుతో ఉన్నాయి. మొత్తం 10,130 ఎకరాలకు సాగునీటితోపాటు ఈ ప్రాంతంలోని గ్రామాలకు తాగునీరు అందించే పనులు పూర్తి చేశాం. ఈ ప్రాజెక్టుతో డోన్, పత్తికొండ నియోజకవ ర్గాలకు మంచి జరుగుతుంది.

ఆలూరు, పాణ్యం నియోజకవర్గాలకు కూడా మేలు జరుగుతుంది. వెల్దుర్తి, కల్లూరు మండలాల్లో 22 చెరువులకు హంద్రీ%--%నీవా కాలువ నుంచి ఇప్పటికే పైపులైన్ కనెక్టివిటీ పూర్తయింది. ట్రైల్ రన్ చేస్తున్నాం. కృష్ణగిరి, తుగ్గలి, మద్దికెర, దేవనకొండ, పత్తికొండ మండలాల్లోని 14 చెరువులకు కూడా పైపులైన్ కనెక్టివిటీ పూర్తయి ట్రైల్ రన్ జరుగుతోంది. ప్యాపిలి, డోన్ మండలాల్లో 19 చెరువులకు పైపులైన్ పూర్తయింది. జొన్నగిరి, డోన్, తుగ్గలి మండలాల్లోని మరో 7 చెరువులకు ట్రైల్‌రన్ పూర్తయి చెరువులకు నీళ్లు ఇస్తున్నాం. డోన్ నియో జకవర్గంలో అదనంగా అవసరాన్ని బట్టి మరో 8 చెరువులకూ నీరిస్తున్నాం. మొత్తంగా 77 చెరువులకు సంబంధించి ప్రాజెక్టు పనులను పూర్తి చేశాం.

**గాజులదిన్నె సామర్థ్యం పెంపుతో సాగుకు భరోసా..**

ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గాజులదిన్నె వద్ద ఉన్న సంజీవయ్యసాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 4.5 టీఎంసీలు. 24,372 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు వర్షాధారంతో నిండాల్సిందే. కృష్ణా జలాల కేటాయింపు లేదు. పత్తికొండ నియోజకవర్గంలోని 27 గ్రామాలకు, కృష్ణగిరి మండలంలో 55 ఆవాసాలకు, గోనెగండ్ల మండలంలోని 10 ఆవాసాలకు, డోన్ మునిసిపాలిటీకి ఇది తా గునీరు అందిస్తోంది. కర్నూలు కార్పొరేషన్‌కు కూడా తాగునీటిని అందిస్తోంది. ఇన్ని రకాలుగా ఉప యోగపడే ఈ ప్రాజెక్టు సామర్థ్యాన్ని మనం వచ్చిన తర్వాత 4.5 నుంచి 5 టీఎంసీలకు పెంచాం.

హంద్రీ నీవా ప్రధాన కాలువ నుంచి తూము నిర్మించి రూ.57 కోట్లతో నీళ్లు ఇస్తున్నాం. ఆ పనులు కూడా పూర్తి చేసినందుకు గర్వపడుతున్నా. ఈ ప్రాంతానికి ఇంత ఉపయోగపడే ఈ ప్రాజెక్టుపై గతంలో ఎప్పు డూ ఎవరూ ఆలోచన చేయలేదు. ఇక్కడ వర్షాలు పడితేనే వ్యవసాయం. చెరువులున్నా నింపాలనే ఆలోచన ఎవరూ చేయలేదు. ఎన్నికల సముయంలోనే కొందరికి టెంకాయలు, జీవోలు గుర్తొస్తాయి. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన రాదు. నా 3,648 కిలోమీటర్ల పాదయాత్రలో ఇక్కడకు వచ్చి నప్పుడు మీ కష్టాలు చూశా. మీకు నేనున్నానని చెప్పా. మాట ప్రకారం నాలుగేళ్లలో పూర్తి చేసి ఆశీస్సుల కోసం మీ ముందు నిలబడుతున్నా.

# రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు.. అక్టోబరు 6న షెడ్యూల్?

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి. జనవరి 16న శాసనసభ తొలి సమావేశం జరిగింది. దీన్ని బట్టి.. 2024 జనవరి 17లోపు కొత్త శాసనసభ కొలువుదీరాలి. అందుకు అనుగుణంగా ఈ ఏడాది అక్టోబరు మొదటి వారంలో షెడ్యూల్ విడుదలవ్వాలి. ఆ తర్వాత.. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు కనీసం రెండు నెలల సమయం అవసరం. మంత్రి కేటీఆర్ కూడా "అక్టోబరు 10లోపు షెడ్యూల్ విడుదలవ్వాలి. అంతకు మించి ఆలస్యం జరిగితే.. ఎన్నికల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తుతాయి" అంటూ ఈ మధ్య ఎక్స్ వేదికగా అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో అక్టోబరు మొదటి వారంలోనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశాలున్నట్లు స్పష్టమవుతుంది. భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) తరఫున రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు ప్రత్యేక బృందం రానుంది. అక్టోబరు 3, 4, 5 తేదీల్లో ఈ బృందం రాష్ట్రంలో పర్యటించనుంది. రాష్ట్రంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది, పోలీసు బందోబస్తు వంటి పలు అంశాలను పరిశీలించనుంది. ఈ పరిశీలన పూర్తయిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రత్యేక నివేదికను సమర్పించనుంది. ఆ నివేదిక అందిన వెంటనే ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం అక్టోబరు 6న ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఆ తేదీన కుదరకపోతే.. అక్టోబరు 10వ తేదీలోపు షెడ్యూల్‌ను జారీ చేస్తారని భావిస్తున్నారు. షెడ్యూల్ జారీ అయిన నెల తర్వాత నోటిఫికేషన్‌ను విడుదల అవుతుంది. ఆ తర్వాత.. అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్ల పర్వం ప్రారంభమైన నెల రోజుల్లో ఎన్నికల ప్రక్రియను ముగించాలి. కేంద్ర బృందం పర్యటనకు సంబంధించి రాష్ట్ర అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తిచేశారు. అటు ఓటర్ల జాబితా రెండో సవరణలో భాగంగా అభ్యర్థనలు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను మంగళవారం ముగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 వరకు కొత్త ఓటర్ల నమోదుకు 13.06లక్షల దరఖాస్తులు, పేర్ల తొలగింపునకు 6.26 లక్షల అర్జీలు అందాయి. సవరణలకోసం 7.77 లక్షల దరఖాస్తులు అందినట్లు ఎన్నికల విభాగం అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను ఈనెల 27 లోపు పరిష్కరించి.. అక్టోబరు 4న తుది జాబితాను విడుదల చేస్తారు. గడువు ముగిసినప్పటికీ.. పౌరులు ఎప్పుడైనా దరఖాస్తులు పంపే వెసులుబాటు ఉందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) కార్యాలయం వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 14.72 లక్షలమంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారని, 18-19 ఏళ్ల వయసున్న ఓటర్లు జనవరి 5 నాటికి 2.79 లక్షలుండగా, మంగళవారం వరకు 6.51 లక్షలకు పెరిగినట్లు తెలిపింది. మొత్తం ఓటర్లు 3.13 కోట్లు ఉన్నారని, ఇందులో పురుషుల సంఖ్య 1.57 కోట్లు కాగా.. మహిళల వాటా 1.56 కోట్లు, ఇతరులు 2,226 మంది ఉన్నారు. వివిధ కారణాల వల్ల 3.39 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించారు.

# కెనడాతో ముదురుతున్న వివాదం!

(మొదటి పేజీ తరువాయి)

టొరంటో, న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: కెనడా, భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. చర్చల స్థాయిలో ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకునే దశ దాటిపోయి దౌత్యాధికారులను పరస్పరం బహిష్కరించుకునే పరిస్థితి వచ్చింది. దీనికంతటికీ కారణం.. సిక్కు ఉగ్రవాద సంస్థ ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ (కేటీఎఫ్) అధినేత హర్దీప్ సింగ్ నిజ్జర్ (45) హత్య. ఈ ఏడాది జూన్ 18న కెనడాలోని బ్రిటీష్ కొలంబియాలో రాష్ట్రం సర్రేలో ఒక గురుద్వారా బయట హర్దీపను ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. కెనడా నుంచి పని చేస్తున్న కేటీఎఫ్‌ను భారత ప్రభుత్వం గతంలోనే నిషేధించింది. హర్దీపను కరడుగట్టిన ఉగ్రవాదిగా పేర్కొంటూ అతడి తలపై రూ.10 లక్షల రివార్డును కూడా ప్రకటించింది. హర్దీప్ హత్య నేపథ్యంలో, భారత్-కెనడా సంబంధాలు తీవ్ర కుదుపునకు లోనయ్యాయి. సోమవారం కెనడా పార్లమెంటులో ఆ దేశ ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో చేసిన ప్రకటనతో పరిస్థితులు మరింత క్షీణించాయి. 'కెనడా పౌరుడు హర్దీపసింగ్ నిజ్జార్ హత్యకు, భారత ప్రభుత్వ ఏజెంట్లకు మధ్య సంబం?ధం ఉందన్న ఆరోపణలపై కెనడా దర్యాప్తు సంస్థలు గత కొన్ని వారాలుగా గట్టిగా దర్యాప్తు చేస్తున్నాయి. కెనడా గడ్డ మీద కెనడా పౌరుడిని హత్య చేసిన ఘటనలో ఒక విదేశీ ప్రభుత్వానికి ప్రమేయం ఉండటం ఈ దేశ సార్వభౌమాధికారానికే భంగకరం.' అని ట్రూడో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కెనడా విదేశాంగమంత్రి మెలానీ జోలీ.. తమ దేశంలోని భారత రాయబార కార్యాలయం నుంచి సీనియర్ అధికారి పవన్ కుమార్ రాయ్‌ను బహిష్కరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. పవన్ కుమార్ రాయ్ కెనడాలో భారత గూఢచార సంస్థ (రా)విభాగం అధిపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ఇంటింటికీ అభయ హస్తం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టింది. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన పార్టీ జాతీయ నేతలు ఒక్కొక్కరు ఒక్కో నియోజకవర్గానికి వెళ్లి దీన్ని ప్రారంభించారు. సుమారు వంద మంది జాతీయ నేతలు రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో ప్రారంభించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఇకపై స్థానిక పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును పంచుతూ..పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలనూ అమలు చేస్తామని చెప్పడంతో పాటు కార్డు అందినట్లుగా రసీదులూ తీసుకోనున్నారని వెల్లడించాయి.విజయభేరి సభలో ప్రకటించిన కాంగ్రెస్ గ్యారెంటీలకు క్షేత్రస్థాయిలో అనూహ్య స్పందన కనిపిస్తోందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. వినాయక చవితి రోజున పార్టీ జాతీయ నేతలు రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చేలా ఉండడంతో క్షేత్రస్థాయిలో అనూహ్య స్పందన వచ్చిందని నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇది బాగా కనిపించిందంటున్నారు. రైతులతో పాటు కౌలు రైతులకూ ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సాయం, వ్యవసాయ కార్మికునికి రూ.12 వేలు గ్యారెంటీ అనేది రైతాంగం మొత్తాన్ని ఆకర్షించేలా ఉందని అంటున్నారు.

# నారీశక్తికి వందనం

(మొదటి పేజీ తరువాయి)

నూతన భవనంలో లోక్‌సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బిల్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లు రికార్డుకెక్కింది. ఉభయసభల ఆమోదం, ఆ తర్వాత రాష్ట్రపతి సంతకంతో బిల్లు చట్టంగా మారనుంది.

**మహిళా కోటా ఇప్పుడే కాదు**

జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ల చట్టం అమల్లోకి రానుంది. అంటే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం లేదు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో అమల్లోకి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. 2027 తర్వాతే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అమలవుతాయని ప్రధాని నరేంద్ర మోదీ సంకేతాలిచ్చారు. మహిళల కోటా బిల్లు చట్టంగా మారిన తర్వాత 15 సంవత్సరాలపాటు అమల్లో ఉంటుంది. ఆ తర్వాత కాల వ్యవధిని పొడిగించవచ్చు. 1996 నుంచి.. గత 27 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికార ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు పలు విపక్షాలు సైతం ఈ బిల్లుకు మద్దతు ప్రకటించాయి. పార్లమెంట్‌లో బిల్లు సునాయాసంగా ఆమోదం పొందడం ఖాయమేనని చెప్పొచ్చు. మహిళా రిజర్వేషన్ బిల్లు ముమ్మాటికీ తమదేనని కాంగ్రెస్ పార్టీ ఎంపీ సోనియా గాంధీ వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రస్తుత లోక్‌సభలో 82 మంది మహిళలున్నారు. రిజర్వేషన్ల చట్టంతో ఈ సంఖ్య 181కి చేరుతుందని మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ చెప్పారు.

# ఏపీ విభజన సరిగా జరగలేదు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సరిగా జరగలేదని ప్రధాని మోదీ అన్నారు. పాత పార్లమెంటులోని సెంట్రల్ హాలులో సోమవారం జరిగిన '75 ఏళ్ల పార్లమెంటరీ ప్రయాణం'పై జరిగిన చర్చను మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు అంశాన్నీ ప్రస్తావించారు. "తెలంగాణ ఏర్పాటు ఈ పార్లమెంటు భవనంలోనే జరిగింది. కానీ, వాజ్‌పేయీ హయాంలో ఉత్తరాఖండ్, ఝూర?ండ్, ఛత్తీసగఢ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసినట్లుగా తెలంగాణను ఏర్పాటు చేయలేదు. అప్పుడు మూడు రాష్ట్రాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశారు. ఆ సమయంలో అన్ని ప్రాంతాల్లో సంబరాలు చేసుకున్నారు. కానీ, యూపీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ విభజన సరిగా జరగలేదు. ఏపీ నుంచి తెలంగాణను వేరు చేసిన సమయంలో ఇరు రాష్ట్రాల మధ్య అగాధం నెలకొంది. రక్తం చిందింది. అటు తెలంగాణ ప్రజలు కానీ ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కానీ సంబరాలు చేసుకోలేదు" అని మోదీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ.. ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన ట్వీట్‌ను రీట్వీట్ చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. తెలంగాణ త్యాగాల విలువ, పోరాట స్ఫూర్తిని కించపరిచేలా మోదీ మాట్లాడడం ఘోరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సంబరాలు జరగలేదనడం ప్రధానమంత్రి అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనమని మంత్రి కేటీఆర్ అన్నారు.


## హీరో నవదీప్ ఇంట్లో నార్కోటిక్ బ్యూరో సోదాలు

హీరో నవదీప్ ఇంట్లో నార్కోటిక్స్ బ్యూరో అధికారులు సోదాలు నిర్వహించారు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్ 37వ నిందితుడిగా ఉన్నాడు. పోలీసులు సోదాలు చేసే సమయంలో నవదీప్ ఇంట్లో లేరని తెలుస్తున్నది. అయితే తనను అరెస్టు చేయవద్దు అంటూ ఇప్పటికే ఆయన కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఇదే కేసులో నిందితుడు రాంచంద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రాంచంద్ నుంచి నవదీప్ డ్రగ్స్ కొన్నట్లు నార్కోటిక్ బ్యూరో చెబుతున్నది. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేసింది. కాగా, ఈ కేసులో నవదీప్ మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నార్కోటిక్ పోలీసులు కూడా కౌంటర్ దాఖలు చేయనున్నారు. హైదరాబాద్‌లో ఇటీవల వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్ వ్యవహారంలో పలువురు ఫైనాన్షియర్లు పట్టుబడ్డారు. ఆగస్టు 31న మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన రేవ్ పార్టీని తెలంగాణ స్టేట్ నార్కోటిక్ బ్యూరో భగ్నం చేసింది. స్థానిక పోలీసులతో కలిసి జరిపిన దాడుల్లో సినీ నిర్మాత వెంకట్‌తో పాటు మరో ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారంతా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు.

# సాగర తీరంలో సరికొత్త మణిహారం

**హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో లేక్ ఫ్రంట్ పార్కు సిద్ధం**

**రూ.26.65 కోట్ల వ్యయం%ౌా% 10 ఎకరాల్లో నిర్మాణం**



చల్లని సాయంత్రాన.. సాగర తీరంలో చుట్టూ పచ్చని చెట్లు.. మధ్యలో నీరు.. నీటి ఉపరితలంపై నుంచి 15 మీటర్ల ఎత్తులో నడుచుకుంటూ వెళితే.. ఆ దృశ్యం మనస్సును హత్తుకుంటుంది.నగరవాసులకు ఇలాంటి అనుభూతిని పంచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్‌ఎండీఏ) సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా లేక్ ఫ్రంట్ పార్కును సిద్ధం చేస్తోంది. సుమారు రూ.26 కోట్లతో 10 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ పార్కును మంత్రి కేటీ రామారావు త్వరలోనే ప్రారంభించనున్నారు. పచ్చని చెట్ల మధ్య నుంచి నడుచుకుంటూ నీటి పైకి ఎంచక్కా వెళ్లిపోవచ్చు. నీటి ఉపరితలం నుంచి 15 మీటర్ల ఎత్తులో చూస్తే అది ఒక అద్భుత దృశ్య కావ్యం అవుతుంది. అలాంటి నిజమైన అనుభూతిని పొందేందుకు హుస్సేన్‌సాగర్ తీరం వేదికగా మారనున్నది. నగర వాసులకే కాకుండా దేశ, విదేశీ పర్యాటకులకు టూరిస్టు ప్రాంతంగా పేరుగాంచిన హుస్సేన్‌సాగర్ ఇప్పుడు సరికొత్త హంగులతో కట్టుకోనున్నది. హెచ్‌ఎండీఏ చేపట్టిన లేక్ ఫ్రంట్ పార్కును త్వరలోనే మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మహానగరంలో ఎన్నో పార్కులు ఉన్నా, వాటికి పూర్తి భిన్నంగా.. అత్యాధునిక డిజైన్లు, సరికొత్త అనుభూతిని పొందేలా సాగర తీరంలో లేక్ ఫ్రంట్ పార్కును ఏర్పాటు చేశారు. సుమారు 10 ఎకరాల్లో రూ.26 కోట్ల వ్యయంతో అద్భుతంగా నిర్మించారు. నీటి పైకి వెళ్లేలా రెండు చోట్ల ఏర్పాటు చేసిన బోర్డు వాక్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి.

**లేక్ ఫ్రంట్ పార్కు ఫీచర్లు..**

సుమారు 10ఎకరాల్లో చేపట్టిన పార్కులో 25 ఏళ్ల వయస్సు ఉన్న 22 చెట్లను ట్రాన్స్‌ప్లాంటెడ్ ద్వారా నాటారు. అవి పచ్చదనంతో ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా పార్కులో 40 రకాల చెట్లను నాటారు. వీటితో పాటు దోమల నివారణ చెట్లతో పాటు సుగంధ ద్రవ్యాలను వెదజల్లే చెట్లు ఉన్నాయి.

ల్యాండ్‌స్కేపింగ్ (పచ్చదనం) కోసం సుమారు 4లక్షల మొక్కలను ఆకర్షణీయమైన డిజైన్లతో నాటారు. వీటి కోసం మొట్ట మొదటిసారిగా పేర్లతో పాటు బార్‌కోడింగ్‌ను ఏర్పాటు చేశారు.

పరిపాలన భవనంతో పాటు టికెట్ కౌంటర్ బ్లాక్, భద్రతా గదులు, మూత్రశాలలు, ఇతర మౌలిక వసతులను కల్పించారు.

విద్యుత్‌తో వెలిగే బొల్లార్స్, డెకరేటివ్ ఎల్‌ఈడీ లైటింగ్, హైమాస్ట్ లైటింగ్, నవీ కాలమ్ లైటింగ్, నియో ఫ్లెక్సీ లైటింగ్‌లను పార్కులోని బోర్డు వాక్‌ల వెంబడి ఏర్పాటు చేశారు.

లేక్ ఫ్రంట్ పార్కులో నిర్మించిన బోర్డు వాక్ డెక్ నీటికి 15 మీటర్ల ఎత్తులో క్యాంటీ లీవర్, పర్గోలాస్‌ల సాయంతో నీటిలోకి వెళ్లినట్లు ఉంటుంది.

లేక్ ఫ్రంట్ పార్కులో ఎన్నో ఆకర్షణీయమైన నిర్మాణాలు ఉన్నాయి. పంచతంత్ర వాక్ వే, సెంట్రల్ పాత్ వే, అండర్‌పాస్‌లు, పెవిలియన్స్, ప్రొమెనేడ్ ఏరియాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.

పార్కులో ఎంతో హైలెట్‌గా నిలిచేవి ఎలివేటెడ్ వాక్‌వేలు (ఆకాశమార్గాలు). ఇందులో మొత్తం 4 ఆకాశ మార్గాలను నిర్మించగా, వీటి పొడవు 110మీటర్లు, క్యాంటీలీవర్ జెట్టి పొడవు 15 మీటర్లు ఉంటుంది. నీటి మీదకు చొచ్చుకు వెళ్లేలా ఉండే వ్యూ పాయింట్ ఆకట్టుకునేలా ఉంటుంది. అదేవిధంగా 2 మీటర్ల వెడల్పుతో కూడిన క్యాంటీలీవర్ వాక్‌వే పొడవు 240 మీటర్లు, 2 మీటర్ల వెడల్పుతో కూడిన వాక్‌వే 690 మీటర్లతో ఉంటుంది.

ప్రజల సందర్శన కోసం పార్కును ఉదయం 5:30 నుంచి 11.30 గంటల వరకు తెరిచి ఉంచుతారు.

పార్కులో ప్రవేశానికి రుసుం చిన్న పిల్లలకు రూ.10, పెద్దలకు రూ.50 వసూలు చేస్తారు. మార్నింగ్ వాకర్స్ కోసం ప్రతి నెలా రూ.100 చార్జీ నిర్ణయించారు.

లేక్ ఫ్రంట్ పార్కు అభివృద్ధి కోసం రూ.22 కోట్లు (సివిల్, ఎలక్ట్రికల్), ల్యాండ్ స్కేపింగ్ కోసం రూ.4.65 కోట్లు వెచ్చించారు.



# జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలి

**మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు**

**చౌటుప్పల్ :సమ సమాజం:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హ్యదరాబాద్ లో అక్టోబర్ 1 వ తేదీన SVK The Constitution & We the people అనే అంశంపై నేషనల్ సెమినార్ నిర్వహించుచున్నాము. ఈ సెమినార్ ప్రముఖ సుప్రీంకోర్టు, హైకోర్టు, న్యాయమూర్తులు,న్యాయవాదులు,మేధావులు పాల్గొని ప్రసంగించనున్నారని మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షుడు తెలిపారు చౌటుప్పల్ కోర్టు ముందు కరపత్రం విడుదల కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ సెమినార్ రాజ్యాంగంపై తీవ్రమైన చర్చ జరుగుతోంది ఈ చర్చనుఅభివృద్ధి వైపు మళ్లించవలసిన అవసరం న్యాయవాదుల మీద ఉన్నదని వారు అన్నారు మౌలిక సూత్రాలకు ఆదేశిక సూత్రాలు దెబ్బ తగలకుండా ప్రభుత్వం, న్యాయవాదులు తగిన చర్య తీసుకోవాలని వారు అన్నారు. ఆదేశిక సూత్రాల అమలుకు న్యాయవాదులు పూనుకోవాలనికోరినరు. రాజ్యాంగం పై జరుగుతున్న దాడులు, పౌర హక్కుల, ఉల్లంఘన పేదరికం, నిరుద్యోగం లాంటి సమస్యల పై చర్చించడం జరుగుతుంది ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్త సావనీరు తీయడం జరుగుతుందని తెలిపారు. ఐలు ఆల్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతున్నారని వారు తేలిపినరు.కావున జిల్లాలోని న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు జల్లా రమేష్,ఎండి ఖయ్యూం పాషా, బార అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నర్సిరెడ్డి కార్యదర్శి పి పరమేష్ ఉడగు శ్రీనివాస్ గౌడ్ మక్తల్ నరసింహ శ్రీశైలం మేడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు–,



# రాచకొండ పరిధిలో సూడో పోలీసులు అరెస్టు చేసిన పోలీసులు

**సమ సమాజం:రంగారెడ్డి డెస్క్ :** రాచకొండలో సూడో పోలీస్ అరెస్ట్ ఆర్ఎస్ఐ అంటూ పోలీస్ అభ్యర్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ పోలీస్ ప్రశాంత్ ప్రశాంత్ పై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో 170,406, 419, 420 సెక్షన్ల కింద కేసు నమోదు గ్రౌండ్లో ప్రాక్టీస్ చేస్తున్న పోలీస్ అభ్యర్థుల దగ్గరికి వెళ్లి తను అంటూ బురిడీ కొట్టించిన ప్రశాంత్ ప్రశాంత్ నుండి పోలీసు యూనిఫామ్ ,షూస్, కాకి సాక్స్, టు మొబైల్ ఫోన్స్, 21,300 క్యాష్ స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పట్నం కాంగ్రెస్ ఇన్చార్జిగా మణిపూర్ మాజీ డిటి సీఎం గైఖాంగంమ్ గాంగ్మీ

**సమ సమాజం:**ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జిగా మణిపూర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 7సార్లు ఎమ్మెల్యే గా, 2 సార్లు సిడబ్ల్యూసి మెంబర్ గా, మణిపూర్ మాజీ పీసీసీ అధ్యక్షులు గా, మాజీ హెూం శాఖ మంత్రి గా, డిప్యూటీ సీఎం గా సేవలందించిన గైఖాంగంమ్ గాంగ్మీ నియమించడం జరిగింది. 18/09/2023 సోమవారం రోజున టిపిసిసి సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు గత 22 సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న నన్ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. గంటకు పైగా జరిగిన సుదీర్ఘ చర్చలో వివిధ అంశాలపై చర్చించారు, ఏఐసిసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకు అవకాశం కల్పించాలన్నారు. చర్చల అనంతరం సానుకూలంగా స్పందించిన గైఖాంగమ్ గాంగ్మీ యువతకు ప్రాధాన్యత లో తను ముందు ఉంటానని యువతకు అవకాశాల గురించి పరిశీలిస్తున్నామని తెలిపారు.



# పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ లో తమ సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తున్న ఝాన్సీ రెడ్డి.

**తొర్రూరులో బీసీ సామాజిక వర్గాన్ని పట్టించుకోని ఎన్నారై ఝాన్సీ రెడ్డి.**

**ఒంటెద్దు పోకడ మానుకోని అందరినీ కలుపుకుపోతేనే కాంగ్రెస్ గెలుపు సాధ్యం.**

**ఓబిసి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, మాజీ మండలాధ్యక్షులు మెరుగు మల్లేశం.**



**తొర్రూరు సమ సమాజం:** పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తన సామాజిక వర్గానికి చెందిన వారికి పెద్ద పీట వేస్తూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకులను విస్మరిస్తూ మోసం చేస్తున్న తీరును మార్చుకోని పాలకుర్తి నియోజకవర్గం లో అధిక శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేయకుండా తొర్రూరు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన చెవిటి సధాకర్ నే కొనసాగించాలని ఓబిసి తొర్రూరు మండల అధ్యక్షుడు దికొండ శ్రీనివాస్ కాంగ్రెస్ తోరూరు మండల మాజీ అధ్యక్షులు మెరుగు మల్లేశం, తొర్రూరు పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అల్వాల సోమయ్య, ఓబీసీ జిల్లా కార్యదర్శి నల్లమాస సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోటగిరి సుదర్శన్, మాచర్ల శ్రీనివాస్, వెలికట్ట గ్రామ పార్టీ అధ్యక్షుడు, వార్డు మెంబర్ ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాస్, రాహుల్ యువసేన నియోజకవర్గం అధ్యక్షులు రాయిపల్లి రాజు, యూత్ ఉపాధ్యక్షులు పస్తం కృష్ణ, వెంకటాపురం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నల్ల మాస వీరబాబు, కంటాయపాలెం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మందపురి చంద్రమౌళి, జిల్లా నాయకులు గట్టు కొమురయ్య, నాయకులు ఎర్రబోయిన వెంకన్న, రాములు, నందా నాయక్, అబ్బాస్, శ్రీకాంత్, రంగయ్య లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెవిటి సధాకర్ తో కలసి దీకొండ శ్రీనివాస్, మేరుగు మల్లేశం, అలవాల సోమయ్య లు మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి ఓడిపోయిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ ప్రజా సమస్యల మీద అనునిత్యం పోరాటాలు చేస్తూ జైలుకు వెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయని అలాంటి వారిని పట్టించుకోకుండా ఝాన్సీ రెడ్డి ఒంటెద్దు పోకడ అవలంబిస్తూ తమ సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తూ బీసీలను విస్మరిస్తున్నారని విమర్శించారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగర ఖాయమని ప్రగల్బాలు పలుకుతున్న ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ని ఇన్ని సంవత్సరాలు కాపాడకున్న పార్టీ నాయకులను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి కారణమైన వారి మాటలే వింటూ నిజమైన నాయకులను లెక్క చేయకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రజల పక్షాన పోరాడిన వారెవరో క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన పెంచుకొని అందరినీ కలుపుకుపోతేనే కాంగ్రెస్ గెలుపు సాధ్యపడుతుందని ఇది గమనించకుండా ఝాన్సీ రెడ్డి గతంలో ఓడిపోవడానికి కారణమైన వారిని నమ్మడం మానుకోవాలని సూచించారు. లేనియెడల ఝాన్సీ రెడ్డి పోకడల విషయాన్ని అధిష్టానానికి తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నన్నే మండల అధ్యక్షునిగా కొనసాగించాలి... సధాకర్...**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి ఓడిపోయిన నాటి నుండి నేటి వరకు తొరూరు మండల ప్రజల వైపు పార్టీ కార్యకర్తల వైపు కూడా చూడకపోతే పార్టీని కార్యకర్తలను సమన్వయం చేస్తూ ఎన్ని సంవత్సరాలు కాపాడుతూ ప్రజల పక్షాన పోరాడిన నన్నే మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగించాలని ఆయన అన్నారు. మరియు తొర్రూరులో బీసీ సామాజిక వర్గం అధిక శాతం ఉన్నందున బీసీ సామాజిక వర్గానికి చెందిన నేను మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు పెరిగే అవకాశం ఉందని లేనియెడల ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేయడానికి వెనుకాడగోమని హెచ్చరించారు.

# అంగన్వాడీలకు అండగా మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి



**సమ సమాజం:** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద చేపట్టిన అంగన్ వాడి ఉద్యోగుల ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్ వాడి ఉద్యోగుల జీతాలు 26వేలు రూపాయలు పెంచి వారికి ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కనీస అవసరాలు కూడా పొందలేని పరిస్థితుల్లో అంగన్వాడి సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం ఎంపీపీ రఘుమారెడ్డి, కందుకూరు వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేశ్, మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్, అందుగుల్ల సత్యనారాయణ, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అఫ్జల్ భేగ్, ప్రశాంత్, వత్తుల నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

**బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ తేజావత్ అభినాయక్**

**చిన్నగూడూరు సమ సమాజం:** అంగన్వాడీ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేసి వారి సమస్యలను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ తేజావత్ అభినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ చిన్నగూడూరు మండలకేంద్రంలో అంగన్వాడీ కార్మికుల సమ్మె తొమ్మిదవ రోజుకు చేరిన సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పాల్గొని దీక్షకు తమ సంఘీభావం, పూర్తి మద్దతును తెలిపారు. ఈసందర్భంగా తేజావత్ అభినాయక్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల ముందు బిఆరెస్ ప్రభుత్వం తెలంగాణ లో మళ్ళీ అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బంది, కాంట్రాక్టు, ఔట్సోరిసింగ్, అంగన్వాడీ ఉద్యోగులను ఒక్క సంతకంతో పర్మినెంట్ చేస్తామని ప్రగల్బాలు పలికి నేడు అదే కేసీఆర్ హామీలను అమలుచేయకుండ రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తున్నడని. కేసీఆర్ మెడలు వంచి హక్కులను సాధించేవరకు ఆగేది లేదని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారు అంగన్వాడీ కార్మికుల సమ్మెకు మద్దత్తు తెలిపారని తాము అధికారంలోకి వస్తే మొదటి సంతకంతోనే అన్ని రంగాల్లో వివిధ హెూదాల్లో పనిచేసే కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కేసీఆర్ దొరల పాలనను గద్దెదించి సమిష్టిగా బహుజన రాజ్యం తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు, ,బిఎస్పీ జిల్లా ఇసి మెంబర్ ఎడ్ల శ్రీను, బిఎస్పీ మరిపెడ, చిన్నగూడూరు మండలాల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి,డెంకెల నవీన్ గౌడ్,అంగన్వాడీ ల యూనియన్ మండల అధ్యక్షులు బి సులోచన, ఎం జ్యోతి, ఏ వెంకటరత్నం, జి వరలక్ష్మి, ఎండి పర్వీన్, పి కవిత బి సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# సమస్య రహిత డివిజన్ గా తీర్చి దిద్దుతాం

**రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్ర నగర్ సమ సమాజం:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాలను పూర్తిసయిలో కల్పించి సమస్య రహిత డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అయన దుర్గ కాలనీ, దుర్గ హిల్స్‌లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ ప్రజలు లేవనెత్తుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆదర్శవంతమైన అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలన్నింటిని దశలవారీగా పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. వారి వెంట డివిజన్ అధ్యక్షులు ప్రేమ్ గౌడ్, రఘు యాదవ్, కుమార్ తదితరులు ఉన్నారు

# 33 అడుగుల మట్టి గణపతి ఏర్పాట్

**ఎల్బీనగర్ సమ సమాజం:**గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమల నగర్ నందు శ్రీ మణికంఠ అయ్యప్ప భక్త సమాజం వారు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాదాపు 33 అడుగుల మట్టి గణపతి ఎర్పాటు చేయడం జరిగింది.అట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి మట్టి గణపతి శ్రేష్టం అలాంటి మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణానికి మంచి జరుగుతుందని,ప్రతి ఒక్కరు కూడా మట్టి గణపతిని పూజించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలపడం జరిగింది.ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుంది అని తెలిపారు.మన పురాతన,శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని,రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు.అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి,తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్టుమెంట్లు, యువజన సంఘాల వారు మీరు ప్రతిష్టించే విగ్రహాలు మట్టి విగ్రహాలుగా ఎంచుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో కన్వీనర్ తులసి శ్రీనివాస్,అధ్యక్షులు రాజు కుమార్,ఉపాదక్షులు బాబూరావు,ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్,కోశాధికారి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు భిక్షాటన చేస్తూ నిరసన

**దంతాలపల్లి సమ సమాజం:**కేంద్రం లో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న రాష్ట్ర క్యాప్త సమ్మె 9వ రోజుకు చేరుకుంది,ప్రభుత్వం వారి సమస్యాలను పరిష్కారం చెయ్యకుండా జాప్యం చేస్తుందని దంతాలపల్లిలో అంగన్వాడీలు బిక్షగాటన కార్యక్రమం చేపట్టారు, అధికార కార్యాలయలలో, షాపుల్లో, ప్రజా ప్రతినిధులను, నాయకులను వారు కలిసి అంగన్వాడీ లసమస్యల నూ తెలీయా పరుస్తూ భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు,ఇకనైనా రాష్ట,కేంద్ర ప్రభుత్వాలు స్పందించి మా సమస్యలను పరిష్కరించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు,లేని యెడల మా ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘము నాయకులు అనుమాండ్ల రమాదేవి, విజయ, మంజుల,పంతం వెంకట లక్ష్మీ, ఉమా, లక్ష్మీ ,మీర, మురగుండ్ల స్వరూప, నీలమ్మా, గంగమ్మ, మాధవి, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నాం

**- స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిరసన వ్యక్తం చేసిన టిడిపి అభిమానులు**

**- పరామర్శించిన పార్లమెంట్ అధ్యక్షులు అశోక్ గౌడ్ నాయకులు**



**మేడిపల్లి సెప్టెంబర్ 19/పృథ్వి ప్రతినిధి : :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసుల్లో పెట్టి ఆయన అరెస్టును ఖండిస్తూ నిరసన దీక్ష తలపెట్టిన తెలుగుదేశం పార్టీ పిర్జాదిగూడ అధ్యక్షులు కుతాడి నర్సింహ ను ఉదయం ఆరు గంటలకే ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నాయకులను అరెస్టు చేసిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చంద్రబాబు అరెస్టుకు ఖండిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆ ర్యాలిని పోలీసులు మధ్యలోనే భగ్నం చేసి స్వచ్ఛందంగా వచ్చిన పార్టీ అభిమానులను, మహిళలను మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు కూతాడి నర్సింహ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా తలపెట్టిన నిరసన దీక్షను భగ్నం చేస్తూ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ చర్యలతో జగన్, కేసీఆర్ తెర వెనుక నాటకం ఆడుతున్నారని ప్రజలకు అర్థమవుతుందని, వచ్చే ఎన్నికల్లో ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను ఒడగొట్టి ప్రజలు బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఇ కార్యక్రమంలో సిఐటియూ పీర్జాదిగూడ నగర కార్యదర్శి ఎన్.సృజన, సన్నీ, శ్రావన్ అనపూర్ణ కాలనీవాసులు శ్రీనివాస్ రావ్ తో పాటు సురేష్ బాబు, ఉషారాణి, వీరమణి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు

## పానగల్.. రోడ్డు ప్రమాదంలో మరణించిన దంపతుల కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన కంచర్ల..



**పృద్వి ప్రతినిధి అర్బన్ నల్గొండ జిల్లా సెప్టెంబర్ 19/2023 :** ఈరోజు ఉదయం.. పానగల్ వద్ద.. మార్నింగ్ వాక్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని...మరణించిన ఓర్సు విష్ణు మూర్తి, స్వప్న దంపతుల పార్థివ దేహాలను..జ నల్లగొండ శాసనసభ్యులు, కంచర్ల భూపాల్ రెడ్డి గారు... ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో సందర్శించి నివాళులర్పించారు... కళాశాల లో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పని చేస్తున్న... విష్ణుమూర్తి అతని భార్య స్వప్న... రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత దురదృష్టకరమైన విషయమని ... వారి పిల్లలు అనాధలయ్యారని.. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని... కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.. వారి పిల్లల పేరు మీద రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామని... ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి.. సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, స్థానిక కౌన్సిలర్ ఆలకుంట్ల మోహన్ బాబు, పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు సూర మహేష్ తదితరులు వెంట ఉన్నారు

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో కేజీబీవీ విద్యార్థినీల విజయకేతనం

**- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**

**- కేజీబీవీ ప్రత్యేక అధికారి కంది భవాని**



**చౌటుప్పల్, పృథ్వి ప్రతినిధి :** జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కేజీబీవీ విద్యార్థినిలు ప్రత్యేకం కనబరిచి జయకేతనం ఎగురవేశారని కేజీబీవీ ప్రత్యేక అధికారి కంది భవాని అన్నారు. ఈ నెల 17నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఖేలో ఇండియా మహిళల లీగ్ జిల్లాస్థాయి పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్ పుట్,డిస్కస్ క్రీడ పోటీల ఎంపికలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినీలు పాల్గొని జిల్లా స్థాయి పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని మొత్తం పదిమంది విద్యార్థినీలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కేజీబీవీ పాఠశాల కళాశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవాని తెలిపారు. ఈ నెల 21న వరంగల్ జిల్లా హనుమకొండలో, ఈ నెల 30, అక్టోబర్ 1తేదీలలో కరీంనగర్ జిల్లాలో జరగబోయే 9వ తెలంగాణ అథ్లెటిక్స్ సైట్ జూనియర్ ఛాంపియన్ షిప్, సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్,ఖే లో ఇండియా ఉమెన్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటున్న తమ పాఠశాల విద్యార్థులను అభినందించారు. జిల్లాస్థాయి పోటీలలో విజయం సాధించిన వారిలో వి వెన్నెల, వి భవ్య శ్రీ,వి అఖిల, జి సిరి, డిహారిక, శివాని, ఎం అనుశ్రీ విద్యార్థులు ఉన్నారు. జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో విద్యార్థులు విజయం సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. పాఠశాల క్రీడా ఉపాధ్యాయురాలు పెద్దగోని అనితను, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.

# చట్టసభల్లో ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి



**హైదరాబాద్ సెప్టెంబర్ 19 పృథ్వి ప్రతినిధి :** చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే బీజేపి 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన 50 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత ఐ.ఏ.ఎస్ అధికారి జి.కృష్ణయ్య ను హత్య చేసిన ఆనంద్ మోహన్ శిక్షను తగ్గించి జైలు నుంచి ఎందుకు విడుదల చేశారో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఇండియా కూటమిలో ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సమాధానం చెప్పాలన్నారు.ఈడీ కేసులను తప్పించుకోవడం కోసమే కవిత మహిళా బిల్లు కోసం ధర్నా చేసిందన్నారు.బీఆర్ఎస్ లో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సంఖ్య కేవలం ఆరుగురు ఆధిపత్య వర్గాలకు చెందిన వారేనన్నారు. నిజంగా కవితకు చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీలో మహిళకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలు అమలకు ఆచరణ సాధ్యం కావని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ఒరిగిందేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను కేవలం ఆధిపత్య పాలకులు పథకాలకు లబ్ధిదారులుగా మర్చారన్న ఆయన బహుజనులకు అధికారంలో మాత్రం వాటా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ హామీలు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ,డీఎస్సీ రాత పరీక్షలను ఆరు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్టైమ్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానందరావు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్,అధికార ప్రతినిధులు డా.దేశగాని సాంబశివ గౌడ్,అరుణక్వీన్,జక్కని సంజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది. సోషల్ డెమోక్రటిక్ ఫోరం తీర్మానాలను పాలసీలుగా అమలు చేయండి:ఆకునూరి మురళి తెలంగాణలో విద్యా,వైద్యం, వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ ఐఏఎస్ అధికారి,సోషల్ డెమోక్రటిక్ ఫోరం (ఎస్డీఎఫ్) కన్వీనర్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసి,సోషల్ డెమోక్రటిక్ ఫోరం (ఎస్డీఎఫ్) చేసిన తీర్మానాలను పాలసీలుగా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో 40 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

## విజయ భేరి సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నూతనకల్ సెప్టెంబర్ 17( పృథ్వి న్యూస్) :** తుక్కగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు మాజీమంత్రి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సూరారపు కృష్ణవేణి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. నూతనకల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకుల ర్యాలీని ప్రారంబించారు. ఈ సందర్బంగా కృష్ణవేణి మాట్లాడుతూ తుంగతుర్తి లో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకళ, సర్పంచ్ కరుణశ్రీగిరిధర్ రెడ్డి,యాస ముత్తా రెడ్డి, మల్లారెడ్డి,అంజయ్య, మహేష్,వెంకన్న, ఇమ్మారెడ్డి రాజ బహుదూర్ రెడ్డి, జూలూరి కేశవ చారి, యాదగిరి,అర్జున,నవీన్, కందుకూరి నగేష్,గణేశ్, మదు తదితర నేతలు పాల్గొన్నారు.

## రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా శామల లింగస్వామి



**చౌటుప్పల్, పృథ్వి ప్రతినిధి :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు చింతల బాబు, బోదుల లింగస్వామి, పాక చిరంజీవి, కడెం జానీ, ఎర్ర సాని శేఖర్, బొమ్మిరెడ్డి జీవన్ రెడ్డి, వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జటంగి రవి, యూత్ సభ్యుల సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షునిగా శామల లింగస్వామి, ఉపాధ్యక్షునిగా బుడ్డ సురేష్, ప్రధాన కార్యదర్శి గా కొత్తోజు వెంకటాచారి, కోశాధికారిగా బొల్లు ప్రవీణ్, కమిటీ సభ్యులుగా చింతల కిషన్, బోదుల యాదగిరి, కోనేటి కృష్ణ, ఎనమళ్ళ నర్సింహా, బుడ్డ పరమేష్, ఎనమళ్ళ రమణయ్య, పాక నవీన్, ఎనమళ్ళ ఎల్లేష్, కరెంటోతు శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శామల లింగస్వామి మాట్లాడుతూ గౌరవ అధ్యక్షులు, యూత్ సభ్యుల సహకారంతో యూత్ ను ముందుకు తీసుకెళ్తానన్నారు. యూత్ కమిటి తరపున పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతానని, యూత్ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం లో అమరాధామం పరకాల

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారికి బైక్ ర్యాలీ**

**ఆలేరు సెప్టెంబర్ 19 పృథ్వి ప్రతినిధి :** ఆలేరు మండలం ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ విమోచన అమృత వాత్సవాలు అమరాధామం పరకాల బైక్ ర్యాలీకి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారికి బైక్ ర్యాలీ ఆలేరు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు పల్లెపాటి సత్యనారాయణ సుధా గారి శంకర్ గౌడ్ తదితరులు స్వాగతం పలికినారు ఈ కార్యక్రమంల బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్ జిల్లా నాయకులు ఆలేరు నియోజకవర్గంలో బిజెపి నాయకులు బూతు స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారుద

## జి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**సెప్టెంబర్ 19 పృథ్వీ ప్రతినిధి యాదాద్రి :** వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల నరసమ్మ సుంకరి నరసింహ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా జిల్లా నాయకులు జి ఎల్ ఆర్ ఫౌండేషన్ అధినేత గుర్రం లక్ష్మారెడ్డి గారు ఆర్థిక సహకారం అందించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిరికొండ జాంగిర్ మార్కెట్ డైరెక్టర్ కందుల శ్రీనివాస్ ఉప సర్పంచ్ నరేష్ మహేష్ బోదాసు బాలరాజు తదితరులు పాల్గొన్నారు



## మహిళా రిజర్వేషన్ బిల్లు కవితక్కా కృషి వలనే ఆమోదం కలిగింది... కేర్చి పల్లి సర్పంచ్ మంజులా నాగరాజు.....

**భువనగిరి నియోజకవర్గం సెప్టెంబర్ 19 పృథ్వి ప్రతినిధి యాదాద్రి :** చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు మహిళ రిజర్వేషన్ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకొచ్చింది..రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నేడు దిగువ సభలో ప్రవేశపెట్టారు....మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రీజర్వేషన్ కల్పించాలని ఢిల్లీ గడ్డ మీద ఉద్యమం చేసిన కవితక్క వలనే ఈరోజు కేంద్రం ప్రభుత్వం దిగొచ్చి ఈ బిల్ తీసుకొచ్చిందని కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ మంజులా నాగరాజు అన్నారు...ఈరోజు నూతన పార్లమెంట్ భవనం లో మహిళా బిల్ ప్రవేశ పెట్టినందుకు ఎమ్మెల్సీ కవితక్క ను కలసి ఆమెకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్ మంజులా నాగరాజు....మహిళల అభివృద్ధి కోసం పాటు పడుతున్న కవితక్క కృషి వలనే ఈరోజు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందని.. భవిష్యత్తులో కూడా మహిళలకు చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత కల్పించేలా చూడాలని కవితక్క ను కోరారు. కార్యక్రమంలో కేర్చుపల్లి.సర్పంచ్ మంజులా నాగరాజు.. పాల్గొన్నారు

## మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం జనచైతన్య వేదిక,

**గుంటూరు సెప్టెంబర్ 19: పృద్వి ప్రతినిధి :** 2010 లో రాజ్యసభలో మహిళా బిల్లు ఆమోదం పొంది, లోక్‌సభ లో ఆమోదం లభించక గత 13 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును నారీశక్తి వందన్ పేరుతో ఈనెల 19వ తేదిన భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని లోక్‌సభ లో ప్రవేశపెట్టడాన్ని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటి స్వాగతిస్తుంది. త్వరలో లోక్‌సభ, రాజ్యసభల ఆమోదంతో అమలులోకి రావడం ద్వారా వేలాదిమంది మహిళలు పార్లమెంటులో, శాసనసభలలో ప్రాతినిధ్యం పొందుతారన్నారు. ప్రస్తుతం భారతదేశం చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యంలో ప్రపంచంలో క్రిందినుండి 20వ స్థానంలో ఉన్నామన్నారు. రౌండా, క్యూబా, నికరాగువా, మెక్సికో, న్యూజిలాండ్ దేశాల చట్టసభలలో మహిళలు 50 శాతానికి మించి ఉన్నారని మనదేశంలో 15% లోపుగా ఉండడం శోచనీయం అన్నారు. 2029 నుండి దేశవ్యాప్తంగా చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం 33 శాతం అమలుకానుందని, హర్షం వ్యక్తం చేశారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్.

**రాజేంద్ర నగర్ సెప్టెంబర్ 19/ప్రద్వి ప్రతినిధి :** రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్ నిమజ్జనం కొరకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ ఈఈ నరేందర్ గౌడ్ ఏఈ వేంకోభా ఉన్నారు వినాయకుణ్ణి ప్రతిష్టించి 3 వ రోజు కావున అపార్ట్ మెంట్ ల . కాలనీల భక్తులు చాలా మంది భక్తులు నిమజ్జనానికి వస్తారు భక్తులకు గణేష్ నిమజ్జనం కొరకు క్రేన్ సౌకర్యం కూడా వుంటుంది ఇప్పటికే లైటింగ్ సౌకర్యం స్టేజ్ పబ్లిక్ అడ్రస్ సౌండ్ సిస్టమ్ శానిటేషన్ వారిచే క్లీనింగ్ పార్కింగ్ సౌకర్యం అంతా ఎర్పాటు చేయడం జరిగింది డీసీపీ జగదీశ్వర్ రెడ్డి చే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఎలాక్ట్రిసిటి ఏఈ హతిరాం గారు 500 కేవీ ట్రాన్స్ఫారం ఎర్పాటు చేయడం జరిగింది దాదాపు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది భగవంతుని దయతో ప్రతీ సారి వర్షాల వల్ల పత్తి కుంట మంచి నీటి తో నిండి పోయింది ఈ విషయం అందరికీ తెలిసిందే కావున భక్తులు ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి కోరుచున్నాము

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in